RNI-TELTEL/2017/72695

1 డిసెంబర్ 2022

# శుభ తెలంగాణ

గురువారం | మేడ్చల్

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

సంపుటి : 5, సంచిక :272

వెల: 4 రూ/.

Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.




## కవిత - షర్మిల మధ్య ట్వీట్ల యుద్ధం

- పనితనం లేని గులాబీ తోటలో కవితలకు కొదవలేదన్న షర్మిల
- మీకు నిన్నటిదాకా పులివెందులలో ఓటు ఉందన్న కవిత
- ఉద్యమంలో పుట్టిన మట్టి కవితను తానని వ్యాఖ్య

-మిగతా 2లో

## నేడు రాజ్ భవన్‌కి వైఎస్ షర్మిల



హైదరాబాద్(శుభ తెలంగాణ): వైఎస్సార్టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల గురు వారం రాజ్ భవన్ కి వెళ్లనున్నారు. ఉదయం 11.30 గంటలకు గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ తో భేటీ కానున్నారు. తన అరెస్ట్ సహా టీఆర్ఎస్ కార్యకర్తలు, పోలీసులు జరిపిన దాడులపై గవర్నర్ కు వివరించనున్నారు. అలాగే తన పాదయాత్రకు సంబంధించిన విషయాలను చర్చించే అవకాశం

-మిగతా 2లో

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఇవాళ ఉదయం అరెస్ట్ అయిన అమిత్ అరోరా రిమాండ్ రిపోర్టులో ఎమ్మెల్సీ కవిత పేరును ఈడీ ప్రస్తావించడం కలకలం సృష్టించింది. ఆమ్? ఆద్మీ పార్టీకి కమీషన్ల కోసమే ఢిల్లీ లిక్కర్ పాలసీలో అత్యధికంగా మార్జిన్ పెట్టారని అందులో ఆరోపించారు. ఆమ్? ఆద్మీ పార్టీ తరఫున విజయ్ నాయర్ రూ.100 కోట్ల ముడుపులు తీసుకున్నట్లు చెప్పారు. విజయ్ నాయర్ కు సౌత్ గ్రూప్ నుంచి వంద కోట్లు అందాయని, సౌత్ గ్రూప్ లో ఎమ్మెల్సీ కవిత, ఏపీ వైసీపీ ఎంపీ మాగుంట శ్రీనివాసులు, శరత్ రెడ్డి ఉన్నారని ఈడీ తెలిపింది.

# ఈడీ రిమాండ్ రిపోర్టులో ఎమ్మెల్సీ కవిత పేరు

### 9 నెలల్లో 10 ఫోన్లు మార్చిన ఎమ్మెల్సీ కవిత

### ప్రలోభాలతో ఢిల్లీ లిక్కర్ పాలసీలో మార్పులు చేయించిన 'సౌత్ గ్రూప్'

- అమిత్ అరోరా రిమాండ్ రిపోర్టులో కీలక విషయాలు
- రూ. 100 కోట్లను చెల్లించిన సౌత్ గ్రూప్
- సౌత్ గ్రూప్ ను నియంత్రించిన శరత్ రెడ్డి, కవిత, మాగుంట




హైదరాబాద్(శుభ తెలంగాణ): ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఎమ్మెల్సీ కవిత పేరు తెరపైకి వచ్చింది. ఇన్నాళ్లు మీడియా ప్రచారం.. తప్ప అధికారికంగా కేంద్ర దర్యాప్తు సంస్థలు ఆమె పేరును ప్రకటించలేదు. కానీ మొదటిసారిగా ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో కవిత పేరును ఈడీ అధికారులు ప్రస్తావించారు. ఇవాళ (బుధవారం) ఉదయం అరెస్ట్ అయిన అమిత్ అరోరా రిమాండ్ రిపోర్టులో కవిత పేరు కూడా ఉంది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో దాదాపు 36 మంది

-మిగతా 2లో



# చార్జీల పెంపు లేదు

### కొత్త ఏడాదిలోనూ పాత చార్జీలే

- యధావిధిగా ఉచిత విద్యుత్తు పథకం అమలు
- రాష్ట్ర ప్రభుత్వ సబ్సిడీ రూ.10,535 కోట్లు
- వార్షిక వ్యయం రూ.54,060 కోట్లు
- చార్జీల రూపంలో వచ్చే ఆదాయం రూ.43,525 కోట్లు
- ఎస్సీ, ఎస్టీలకు 101 యూనిట్లు ఉచితం
- లాండ్రీలు, సెలూన్‌లకు 250 యూనిట్లు ఉచితం
- చేనేతలు, ఫౌల్ట్రీలకు రూ.2లకే యూనిట్ విద్యుత్తు

హైదరాబాద్(శుభ తెలంగాణ): విద్యు త్తు వినియోగదా రులకు శుభవార్త. 2023-24వ ఆర్థిక సంవత్సరానికి విద్యుత్తు చార్జీల ను పెంచకుండానే ప్రస్తుతం అమలవుతున్న టారిఫ్‌నే వచ్చే ఏడాదిలోనూ అమలు చేయడా నికి విద్యుత్తు శాఖ నిర్ణయించింది. ఈ మేరకు బుధవారం రాష్ట్ర విద్యుత్తు సంస్థలైన రెండు డిస్కంలు విద్యుత్తు నియంత్రణ మండలి (ఈ.ఆర్.సి)కి సమర్పించిన 2023-24వ ఏడాది వార్షిక ఆదాయ అవసరాల నివేదిక (ఏ.ఆర్.ఆర్)లో డిస్కంలు పేర్కొన్నా యి. అదే విధంగా జాతీయస్థాయిలో సంచల నం సృష్టించిన వ్యవసాయానికి 24 గంటలపాటు ఉచితంగా సరఫరా చేసే విద్యుత్తును యధావిధిగా అమలుచేయనున్నారు. ఉచిత విద్యుత్తు పథకంతో ప్రస్తుతం లబ్దిపొందుతున్న 27.62 లక్షల మంది రైతాంగానికి మేలు చేసే విధంగా వచ్చే ఏడాది కూడా ఎలాంటి మార్పులు,

-మిగతా 2లో

## చెల్లని రూపాయికి గీతలెక్కువ, కేసీఆర్ నోటికి వాతలెక్కువ



హైదరాబాద్(శుభ తెలంగాణ): చెల్లని రూపాయికి గీతలెక్కువ, కేసీఆర్ నోటికి వాతలెక్కువ, కోతలెక్కువ అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ అన్నారు. ముఖ్యమంత్రి పదవి కోసం కేసీఆర్ కుటుంబసభ్యులు కొట్లాడుతున్న రు తప్ప మన రాష్ట్ర అభివృద్ధి కోసం మాత్రం ఆలోచిస్తలేరన్నారు. ఇక్కడ రోడ్లు లేవని, మిషన్ భగీరథ

-మిగతా 2లో

## టీఆర్ఎస్ నేతలు గంగుల, రవిచంద్రకు సీబీఐ నోటీసులు

- నకిలీ సీబీఐ అధికారి శ్రీనివాస్ కేసులో నోటీసులు
- రేపు ఢిల్లీలో విచారణకు హాజరు కావాలని గంగులకు నోటీసులు
- గంగుల, రవిచంద్రతో శ్రీనివాస్ కలిసున్న ఫొటోలను గుర్తించిన సీబీఐ అధికారులు

-మిగతా 2లో



హైదరాబాద్(శుభ తెలంగాణ): : తెలంగాణలో టీఆర్ఎస్ నేతలపై ఈడీ, సీబీఐ దాడులు కలకలం రేపుతున్నాయి. తాజాగా మంత్రి గంగుల కమలాకర్,

## బాసర ట్రిపుల్ ఐటీలో 80మంది విద్యార్థులకు ఫుడ్ పాయిజన్



హైదరాబాద్(శుభ తెలంగాణ): బాసర ట్రిపుల్ ఐటీ క్యాంపస్ లో మరోసారి విద్యా ర్థులకు ఫుడ్ పాయిజన్ అయింది. దాదాపు 80మంది విద్యార్థులు భోజనం తిన్న తర్వాత అస్వస్థతకు గురైనట్లు సమాచారం. ఇందులో ఐదుగురు విద్యార్థులకు ట్రిపుల్ ఐటీ క్యాంపస్ లోని ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నట్టు తెలుస్తోంది. మిగిలిన 75మంది విద్యార్థులకు ప్రాథమిక చికిత్స అందించి హాస్టల్ కు పంపించారు.

-మిగతా 2లో



## హైకోర్టులో 'సిట్' కౌంటర్

హైదరాబాద్(శుభ తెలంగాణ): : మొయినాబాద్ ఫాం హౌస్ కేసుకు సంబంధించిన అన్ని పిటిషన్లపై సిట్ అధికారులు హైకోర్టులో కౌంటర్ సమర్పించారు. సిట్ సమర్పించిన కౌంటర్ లో పలు కీలక అంశాలు ఉన్నాయి. ఇందులో అడ్వకేట్ ప్రతాప్ గౌడ్ గురించి కూడా ప్రస్తావన ఉంది. ఇప్పటి వరకు కేసుకు సంబంధించిన నిందితుల జాబితాలో ప్రతాప్

-మిగతా 2లో

## నిమ్స్ మరో మైలురాయి!

### క్యాన్సర్ రోగులకు విజయవంతంగా 500వ శస్త్రచికిత్స

హైదరాబాద్(శుభ తెలంగాణ): హైదరాబాద్‌లోని నిమ్స్ దవాఖాన మరో మైలురాయిని అధిగమించింది. తల, మెడ భాగంలో క్యాన్సర్ సోకిన రోగులకు నిర్వహించే ఖరీదైన పీఎంఎంసీ (ఫెక్టోరాలిస్ మేజర్ మయో క్యుటేనియల్ ఫ్లాప్)

-మిగతా 2లో



## అంగన్‌వాడీలకు ఆత్మగౌరం.. ఆ ఘనత సీఎం కేసీఆర్‌దే

హైదరాబాద్(శుభ తెలంగాణ): : తెలంగాణ రాష్ట్రంలో అంగన్‌వాడీలకు ఆత్మగౌ రవం కల్పించిన ఘనత



ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుం దని రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీశ్‌రావు

-మిగతా 2లో

## 9న మెట్రో రెండో దశ విస్తరణకు సీఎం కేసీఆర్ శంకుస్థాపన



హైదరాబాద్(శుభ తెలంగాణ): హైదరాబాద్ మెట్రో రైల్ రెండో దశ విస్తరణ పనులకు ఈ నెల 9న సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేయనున్నారు. ఈ నేపథ్యంలో ఏర్పాట్లపై బుధవారం పురపాలక శాఖ

-మిగతా 2లో

# టీఆర్ఎస్ నేతలు గంగుల, రవిచంద్రకు సీబీఐ నోటీసులు

-మొదటి పేజి తరువాయి

టీఆర్ఎస్ ఎంపీ వద్దిరాజు రవిచంద్రకు సీబీఐ నోటీసులు అందించింది. ఢిల్లీలో అరెస్ట్ అయిన నకిలీ సీబీఐ అధికారి శ్రీనివాస్ కు చెందిన కేసులో నోటీసులు అందజేసింది. ఈ ఉదయం కరీంనగర్ లో గంగుల ఇంటికి సీబీఐ అధికారులు వెళ్లారు. ఆ సమయంలో ఇంట్లో గంగుల లేకపోవడంతో కుటుంబ సభ్యులకు నోటీసులు అందజేశారు. రేపు ఢిల్లీలో విచారణకు హాజరుకావాలని సీబీఐ ఆ నోటీసుల్లో పేర్కొంది. నకిలీ సీబీఐ అధికారి శ్రీనివాస్ ను సీబీఐ అధికారులు రెండు రోజుల క్రితం అరెస్ట్ చేశారు. గంగుల, రవిచంద్రతో శ్రీనివాస్ కలిసున్న ఫొటోలను సీబీఐ అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలోనే వీరిద్దరికీ నోటీసులు జారీ చేశారు. ఫోన్ డేటా ఆధారంగా సీబీఐ అధికారులు విచారణ జరుపుతున్నారు.

# చార్జీల పెంపు లేదు

-మొదటి పేజి తరువాయి

చేర్పులు లేకుండానే అమలు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది. ఉచిత విద్యుత్తు పథకంతో పాటుగా మరో మూడు రంగాలకు అందిస్తున్న సబ్సిడీల భారం ఏకంగా 10 వేల 535 కోట్ల రూపాయల నిధుల భారాన్ని రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీగా భరిస్తోందని డిస్కంలు ఈ.ఆర్.సి.కి నివేదించాయి. 2023-24వ ఆర్థిక సంవత్సరంలో డిస్కంలకు మొత్తం 54,060 కోట్ల రూపాయల నిధులు అవసరమవుతుండగా ప్రస్తుతం అమలులో ఉన్న విద్యుత్తు చార్జీల రూపంలో డిస్కంలకు 43,525 కోట్ల రూపాయల నిధులు వస్తున్నాయని, లోటు 10,535 కోట్ల రూపాయలు ఉందని డిస్కంలు ఈ.ఆర్.సి.కి తెలిపాయి. అంతేగాక వచ్చే ఆర్థిక సంవత్సరానికి మొత్తం 83,113 మిలియన్ యూనిట్ల విద్యుత్తు అవసరమవుతుందని, అయితే ప్రస్తుతం 73,618 మిలియన్ యూనిట్లు అమ్మకానికి అందుబాటులో ఉందని డిస్కంలు తెలిపాయి. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు 101 యూనిట్ల వరకూ ఉచితంగా విద్యుత్తును సరఫరా చేసే పథకం యధావిధిగా కొనసాగిస్తారు. నాయీ బ్రాహ్మణులు, లాండ్రీలకు నెలకు 250 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్తును సరఫరా చేసే పథకాన్ని కొనసాగిస్తారు. పవర్ లూమ్స్, ఫౌల్ట్రీ ఫాం, స్పిన్నింగ్ మిల్లులకు సబ్సిడీతో ఒక యూనిట్ విద్యుత్తును కేవలం రెండు రూపాయలకే సరఫరా చేసే పథకాన్ని యధావిధిగా వచ్చే ఆర్థిక సంవత్సరంలోనూ కొనసాగించే విధంగా డిస్కంలు ఈ.ఆర్.సి.కి నివేదించాయి. ప్రజాభిప్రాయ సేకరణ తర్వాతే తుది నిర్ణయం:ఈ.ఆర్.సి. చైర్మన్ శ్రీరంగారావువిద్యుత్ ఛార్జీల పెంపు విషయంలో ప్రజాభిప్రాయ సేకరణ తర్వాతే తుది నిర్ణయం తీసుకుంటామని టిఎస్ఈఆర్సి ఛైర్మన్ తన్నీరు శ్రీరంగా రావు బుధవారం మీడియాకు వివరించారు. దక్షిణ, ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు 202324 ఆర్థి క సంవత్సరానికి సంబంధించిన వార్షిక ఆదాయ అవసరాల నివేదిక (ఎఆర్ఆర్), టారీఫ్ ప్రతిపాదనలను సమర్పించాయని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో అమలులో ఉన్న విద్యుత్ ఛార్జీలను 202324లో సైతం యధాతథంగా కొనసాగించాలని, రెండు డిస్కంలు ప్రతిపాదించినట్లు శ్రీరంగారావు తెలిపారు. ఈ ప్రతిపాదనలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత ఈఆర్సి వెబ్సైట్లో ప్రజలకు అందుబాటులో ఉంచుతామన్నారు. ఈ ప్రతిపాదనలపై అభ్యంతరాలను స్వీకరించడంతో పాటు ప్రజాభిప్రాయ సేకరణ కోసం త్వరలో బహిరంగ విచారణ తేదీలను ప్రకటిస్తామన్నారు. అన్ని వర్గాల వాదనలు విన్న తరువాత 202324 సంవత్సరానికి సంబంధించిన రిటైల్ టారీఫ్ ఆర్డర్ను జారీ చేస్తామని వచ్చే ఏడాది 2023 ఏప్రిల్ 1వ తేదీ నుంచి ఈ ఉత్తర్వులు అమల్లోకి వస్తాయన్నారు. కాగా ప్రస్తుత విద్యుత్ ఛార్జీలను వచ్చే ఏడాది సైతం కొనసాగించాలని డిస్కంలు ప్రతిపాదించినప్పటికీ డిస్కంల ఆర్థిక పరిస్థితులను పరిశీలించిన తరువాత అవసరమైతే ఛార్జీలు పెంచాలా? తగ్గించాలా? అనే అంశంపై ఈఆర్సి నిర్ణయం తీసుకుంటుందన్నారు.

# 9న మెట్రో రెండో దశ విస్తరణకు సీఎం కేసీఆర్ శంకుస్థాపన

-మొదటి పేజి తరువాయి

మంత్రి కేటీఆర్ సమీక్షించారు. సమావేశానికి మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, మహమూద్ అలీ, సబితాఇంద్రారెడ్డి, ఎంపీ రంజిత్రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, డీజీపీ, మెట్రోరైల్, పురపాలక, ఎయిర్పోర్టు అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ, శంషాబాద్ నుంచి మొదలుకొని ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ మధ్య ప్రయాణించే లక్షలాది మందికి ఈ మెట్రోరైల్ విస్తరణతో లబ్ధి చేకూరుతుందని తెలిపారు. శంకుస్థాపన ఏర్పాట్లన్నీ ఒకట్రెండు రోజుల్లో పూర్తిచేయాలని ఆదేశించారు. మంత్రులు గురువారం రాజేంద్రనగర్లోని తెలంగాణ పోలీస్ గ్రౌండ్ ను సందర్శించి, పరిశీలించనున్నారు.

# అంగన్వాడీలకు ఆత్మగౌరం.. ఆ ఘనత సీఎం కేసీఆర్దే

-మొదటి పేజి తరువాయి

పేర్కొన్నారు. అంగన్వాడీలకు అధిక వేతనాలు ఇస్తున్న దేశంలోనే ఏకైక రాష్ట్రం తెలంగాణ అని స్పష్టం చేశారు. డబుల్ ఇంజిన్ పాలిస్తున్న రాష్ట్రాల్లో సైతం అంగన్వాడీలకు అరకొర వేతనాలు అందిస్తున్నారని తెలిపారు. అంగన్వాడీల సేవలను, వారి పనితీరును గుర్తించి వేతనాలు పెంచిన ఘనత సీఎం కేసీఆర్దే అని హరీశ్రావు స్పష్టం చేశారు. సిద్దిపేట జిల్లాలో మరో 104 మంది నూతన అంగన్వాడీ టీచర్లు, మినీ అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లకు హరీశ్రావు పోస్టింగ్ ఆర్డర్లు ఇచ్చారు. ఈ సందర్భంగా వారికి మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం హరీశ్రావు మాట్లాడుతూ.. అంగన్ వాడీలకు దేశంలోనే అత్యధిక వేతనం సీఎం కేసీఆర్, టీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్నదని చెప్పారు. ప్రధాని స్వంత రాష్ట్రమైన గుజరాత్లో అంగన్వాడీ టీచర్లకు తక్కువ వేతనాలు ఉన్నాయని, కానీ మన తెలంగాణ రాష్ట్రంలోని అంగన్వాడీ టీచర్లకు రూ.13,650, మినీ అంగన్ వాడీ టీచర్లకు రూ.7,800, అంగన్ వాడీ హెల్పర్లకు రూ.7,800 చొప్పున అత్యధిక వేతనాలు ఇస్తున్నామని పేర్కొన్నారు. ఇలా దేశంలో మరేదైనా రాష్ట్రంలో ఉందా అని కేంద్ర ప్రభుత్వాన్ని మంత్రి హరీశ్ రావు ప్రశ్నించారు. అంగన్ వాడీలు అందిస్తున్న సేవలను గుర్తించి ఈ ఏడాది అక్టోబరు నెలలో 30 శాతం పెంచుతూ తీసుకున్న నిర్ణయం తెలిసిందే. ఈ ఏడాది జూలై నెల నుంచి అమలు చేస్తామని ప్రకటించి, పెంచిన వేతనాలు డిసెంబర్ నెల నుంచి అంగన్ వాడీ ఉద్యోగుల ఖాతాలలో పడుతున్నాయని చెప్పేందుకు సంతోషిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. దీనితో 67 వేల 411 మంది అంగన్ వాడీ ఉద్యోగులకు లబ్ధి చేకూరిందని ఆర్థిక మంత్రి హరీశ్ రావు చెప్పుకొచ్చారు. దు.

# చెల్లని రూపాయికి గీతలెక్కువ, కేసీఆర్ నోటికి వాతలెక్కువ

-మొదటి పేజి తరువాయి

నీళ్లు కూడా రావడం లేదని ఆరోపించారు. తెలంగాణలో ప్రతి ఇంటికీ నల్లా ద్వారా మిషన్ భగీరథ నీళ్లిస్తనన్న ముఖ్యమంత్రి.. ఇక్కడ ఆదిలాబాద్ నియోజకవర్గంలోని మాగావ్ గ్రామంలో మాత్రం నీళ్లు రాలేదన్నారు. అవసరమైతే ఇక్కడికొచ్చి చూడు కేసీఆర్ అని సవాల్ విసిరారు. రోడ్లన్నీ అధ్వాన్నంగా తయారయ్యాయని, డబుల్ బెడ్రూంలు కూడా రాలేదని ఆరోపించారు. కేసీఆర్ నోరు తెరిస్తే అబద్దాలేనని విమర్శించారు. మోడీ గారు ప్రధాని ఆవాస్ యోజన కింద తెలంగాణ రాష్ట్రానికి దాదాపు రూ.4వేల కోట్లు ఇచ్చారని బండి సంజయ్ చెప్పారు. దాన్ని కేసీఆర్ డబుల్ బెడ్రూం ఇళ్ల పేరు చెప్పి కోతలు కోస్తున్నారన్నారు. జాగున్నోళ్లకు ఇల్లు కట్టుకునేందుకు రూ.5లక్షలు ఇస్తనన్న కేసీఆర్..

# చెల్లని రూపాయికి గీతలెక్కువ, కేసీఆర్ నోటికి వాతలెక్కువ

-మొదటి పేజి తరువాయి

ఎక్కడ ఇచ్చాడో తెలియదని ఎద్దేవా చేశారు. మళ్లీ ఇప్పుడేమో జాగున్నోళ్లకు రూ.3లక్షలు ఇస్తమంటున్నడని.. దీన్ని మళ్లీ నమ్ముతమా అని ప్రశ్నించారు. ఒకసారి రూ.3 లక్షలంటడు, మరొకసారి రూ.5 లక్షలంటడని, ఏమిచ్చినా అవి కేంద్రం నుంచి ఇచ్చేదేనని, అవి కూడా దారి మళ్లించిండని ఆరోపించారు. మహారాష్ట్రలో దసరా ఒక్కరోజునే లక్షల ఇళ్లకు గృహ ప్రవేశం చేయించిన ఘనత బీజీపేదేనని గర్వంగా చెప్పారు.

డబుల్ బెడ్రూం ఇళ్లపై ప్రశ్నిస్తే.. ఇప్పటి వరకూ కేసీఆర్ సమాధానమివ్వలేదని బండి సంజయ్ చెప్పారు. కేంద్రమంత్రి వివరాలడిగినా ఎలాంటి సమాచారమివ్వలేదన్నారు. ఇల్లిస్తానని కేసీఆర్ మోసం చేశాడని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ మాగావ్ గ్రామంతో పాటు, తెలంగాణలోని నిలువ నీడ లేని పేదోళ్లకు ఇళ్లను కట్టించే బాధ్యతను బీజేపీ తీసుకుంటుందని బండి సంజయ్ స్పష్టం చేశారు. 2.40లక్షల ఇళ్లను మోడీ గారు సాంక్షన్ చేశారని, ఒక్క ఇళ్లు కూడా కట్టించకుండా ఎలక్షన్లు రాగానే తెల్ల పేపర్లిచ్చి మళ్లీ ఓట్లు వేయించుకుంటాడన్నారు. ఎన్నికలు అయిపోగానే మన ముఖ్యమంత్రి ఫామ్ హౌజ్ లో తాగి పడుకుంటడని విమర్శించారు.

జాబ్ నోటిఫికేషన్లు రేపే ఇస్తా అన్నాడు.. కానీ ఇప్పటికీ ఆ ఊసే లేదని బండి సంజయ్ అన్నారు. ఈ రోజు మాగావ్ లో ఎంతమందికి ఉద్యోగాలిచ్చిండో కేసీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. మనకు ఉద్యోగాలు రావని, ముఖ్యమంత్రి కుటుంబంలో ఉన్న వాళ్లకే ఉద్యోగాలన్నీ అని విమర్శించారు. సీఎం కేసీఆర్ నిరుద్యోగ భృతి ఇయ్యలేదు, ఉద్యోగాలు ఇయ్యలేదని ఆరోపించారు. కానీ మోడీ మాత్రం స్వాతంత్ర్యం వచ్చి 75ఏళ్లు పూర్తయిన సందర్భంగా 75వేల ఉద్యోగాలిచ్చారని, మొత్తం రెండు నెలల లోపల లక్షా 40వేల ఉద్యోగాలిచ్చిన ఘనత బీజేపీదేనని తెలిపారు. రుణమాఫీ చేస్తానన్న కేసీఆర్.. ఈ 8 సంవత్సరాలలో నష్టపోయిన ఏ రైతుకూ కనీసం నష్ట పరిహారం ఇవ్వలేదని బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం రైతు బంధు ఇచ్చి, మొత్తం రైతులను నట్టేట ముంచాడన్నారు. తెలంగాణ రాష్ట్రం రాకముందు నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకుంటే.. రాష్ట్రం వచ్చాక మాత్రం వీడియోలు తీసుకొని మరీ ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని మోడీ గారు చూస్తుంటే.. అభివృద్ధి కాకుండా సీఎం కేసీఆర్ సహకరించడంలేదని ఆరోపించారు. ప్రశ్నిస్తే బీజేపీ నేతలపై కేసులు పెట్టి జైళ్లకు పంపిస్తారా? బండి సంజయ్ నిలదీశారు. తనతో సహా బీజేపీ కార్యకర్తలకు జైళ్లు కొత్త కాదని, ప్రజల కోసం ఎన్నిసార్లైనా జైలుకు వెళతామని స్పష్టం చేశారు. తమ లక్ష్యం గొల్లకొండ కోటపై కాషాయ జెండా ఎగరేయడమేన్న బండి సంజయ్... పేదల ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడమే తమ అంతిమ లక్ష్యమని హామీ ఇచ్చారు.

# నిమ్స్ మరో మైలురాయి!

-మొదటి పేజి తరువాయి

చికిత్సను ఆరోగ్యశ్రీ కింద నిరుపేదలకు ఉచితంగా అందిస్తున్నది. బుధవారం 500వ శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేసింది. ఈ క్యాన్సర్ సోకిన రోగిని రక్తపోటు, మధుమేహం, గుండె, కాలేయం, కిడ్నీ తదితర బహుళ సమస్యలు చుట్టుముట్టి ప్రాణాంతకంగా మారుతున్నాయని వైద్యులు చెప్తున్నారు.

సాధారణంగా హెడ్ అండ్ నెక్ క్యాన్సర్ రోగులకు శస్త్రచికిత్స చేయాలంటే కార్పొరేట్ దవాఖానల్లో దాదాపు రూ.5 లక్షల నుంచి రూ.6 లక్షల వరకు ఖర్చవుతుంది. ఇంత ఖరీదైన చికిత్సతోపాటు ఫాలోఅప్ సేవలను నిమ్స్లో ఉచితంగానే అందిస్తున్నట్టు సర్జికల్ ఆంకాలజీ విభాగాధిపతి డాక్టర్ రాజశేఖర్ శాంతప్ప, హెడ్ అండ్ నెక్ సర్జికల్ స్పెషలిస్ట్ డాక్టర్ శుభ్రాన్శు జీనె తెలిపారు. గతంలో ఈ శస్త్రచికిత్స చేయించుకోవాలంటే దవాఖానలో 10 నుంచి 15 రోజులు ఉండాల్సి వచ్చేది. శస్త్రచికిత్సకు సుమారు 10 గంటల సమయం పట్టేది. ప్రస్తుతం నిమ్స్లో ఉన్న ఆధునిక వైద్య సౌకర్యాలు, కొత్త టెక్నిక్స్తో 3 నుంచి 4 గంటల్లోనే సర్జరీ పూర్తిచేస్తున్నట్టు డాక్టర్ శుభ్రా న్శు జీనె తెలిపారు. 5వ రోజే రోగి ఆరోగ్య పరిస్థితి ఆధారంగా డిశ్చార్జ్ చేస్తున్నట్టు వివరించారు.

**పీఎంఎంసీ అంటే..**

సాధారణంగా తల, మెడ భాగానికి క్యాన్సర్ సోకిన రోగులకు ముఖంలోని భాగాలు దెబ్బతింటాయి. దెబ్బతిన్న భాగాలను ఎముక, కండరాలతో సహా తొలగించాల్సి ఉంటుంది. ఫలితంగా అక్కడ ఏర్పడ్డ ఖాళీ భాగాన్ని పూడ్చడానికి సాధారణంగా కాలు నుంచి చర్మం, కండరాలను తీసుకుంటారు. కానీ పీఎంఎంసీ పద్ధతిలో ఛాతి భాగం నుంచి చర్మాన్ని, కండరాలను తీసుకుంటారు. ఈ ప్రక్రియను ప్లాస్టిక్ సర్జరీ ద్వారా చేస్తారు. సాధారణంగా క్యాన్సర్ శస్త్రచికిత్స, ప్లాస్టిక్ సర్జరీలను వేర్వేరు స్పెషాల్టీ వైద్యులు చేస్తారు. కానీ నిమ్స్లో మాత్రం సర్జికల్ ఆంకాలజిస్టులే చేస్తుండటం విశేషం.

# కవిత - షర్మిల మధ్య ట్వీట్ల యుద్ధం

హైదరాబాద్ : ప్రగతి భవన్ ముట్టడికి యత్నించిన వైఎస్సార్టీపీ అధ్యక్షురాలు షర్మిలను పోలీసులు అరెస్ట్ చేయడం.. ఆ తర్వాత ఆమె బెయిల్ పై బయటకు రావడం విదితమే. ఈ సందర్భంగా టీఆర్ఎస్ పై, ముఖ్యమంత్రి కేసీఆర్ పై షర్మిల విమర్శలు గుప్పించారు. ఈ నేపథ్యంలో షర్మిలపై టీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ట్విట్టర్ ద్వారా తొలిసారి విమర్శలు ఎక్కుపెట్టారు. బీజేపీ కోవర్టు షర్మిల అని విమర్శించారు. ఈ క్రమంలో ఇద్దరి మధ్య ట్వీట్ల వార్ జరిగింది. 'తాము వదిలిన "బాణం"... తానా అంటే తందానా అంటున్న "తామర పువ్వులు"' అని తొలుత షర్మిలను ఉద్దేశించి కవిత వ్యాఖ్యానించారు. ఈ ట్వీట్ పై షర్మిల ఘాటుగా స్పందించారు. 'పాదయాత్రలు చేసింది లేదు.. ప్రజల సమస్యలు చూసింది లేదు.. ఇచ్చిన హామీలు అమలు లేదు.. పదవులే కానీ పనితనం లేని గులాబీ తోటలో 'కవిత'లకు కొదవ లేదు' అని షర్మిల విమర్శించారు. షర్మిల వ్యాఖ్యలపై కవిత మరోసారి అదే స్థాయిలో రిప్లై ఇచ్చారు. ' అమ్మా.. కమల బాణం... ఇది మా తెలంగాణం... పాలేవో నీళ్ళేవో తెలిసిన చైతన్య ప్రజా గణం... మీకు నిన్నటిదాకా పులివెందులలో ఓటు... నేడు తెలంగాణ రూటు... మీరు కమలం కోవర్టు... ఆరేంజ్ ప్యారేట్టు... మీ లాగా పొలిటికల్ టూరిస్ట్ కాను నేను... రాజ్యం వచ్చాకే రాలేదు నేను... ఉద్యమంలో నుంచి పుట్టిన మట్టి "కవిత" ను నేను !' అంటూ షర్మిలపై విమర్శలు గుప్పించారు.

## నేడు రాజ్ భవన్కి వైఎస్ షర్మిల

-మొదటి పేజి తరువాయి

ఉంది. వైఎస్సార్టీపీ చీఫ్ వైఎస్ షర్మిల అరెస్ట్ సహా అందుకు దారి తీసిన పరిణామాలపై గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ఆందోళన వ్యక్తంచేశారు. షర్మిల భద్రత, ఆరోగ్య పరిస్థితిపై ఆవేదన వ్యక్తం చేశారు. షర్మిల లోపల ఉండగా, కారును లాక్కుంటూ తీసుకెళ్లిన దృశ్యాలు కలవరపెట్టినట్లు చెప్పారు. రాజకీయ నేపథ్యం, భావజాలం ఏదైనా కావచ్చు.. మహిళా నాయకులు, మహిళా కార్యకర్తల పట్ల గౌరవంగా వ్యవహరించాల్సిన అవసరముందని గవర్నర్ స్పష్టం చేశారు.

**ప్రగతి భవన్ ముట్టడి..షర్మిల అరెస్ట్..బెయిల్**

నర్సంపేటలో టీఆర్ఎస్ లీడర్ల దాడి, పోలీసుల తీరుకు నిరసనగా వైఎస్సార్టీపీ అధ్యక్షురాలు షర్మిల చేపట్టిన ప్రగతి భవన్ ముట్టడి కార్యక్రమం ఉద్రిక్తంగా మారింది. టీఆర్ఎస్ లీడర్లు ధ్వంసం చేసిన కారును డ్రైవ్ చేసుకుంటూ వెళ్తున్న షర్మిలను పోలీసులు అడ్డుకున్నారు. ఆమె కారులోంచి దిగకపోవడంతో టోయింగ్ వెహికల్? తీసుకువచ్చి కారును ఎస్ఆర్ నగర్ పోలీస్ స్టేషన్కు లాక్కెళ్లారు. ఈ క్రమంలో పోలీసులను అడ్డుకునేందుకు వైఎస్సార్టీపీ కార్యకర్తలు ప్రయత్నించారు. వారిని పోలీసులు చెదరగొట్టారు. స్టేషన్లో బలవంతంగా కారు డోర్లు ఓపెన్ చేసి.. షర్మిల, ఆమె అనుచరులను అరెస్ట్ చేశారు. మంగళవారం రాత్రి నాంపల్లి కోర్టులో ప్రవేశపెట్టగా.. జడ్జి బెయిల్ మంజూరు చేశారు.

# ఈడీ రిమాండ్ రిపోర్టులో ఎమ్మెల్సీ కవిత పేరు

-మొదటి పేజి తరువాయి

నిందితులు/ అనుమానితులు ఉన్నారని అమిత్? అరోరా రిమాండ్? రిపోర్టులో ఈడీ పేర్కొంది. వారందరూ దాదాపు 170 ఫోన్లను వినియోగించారని.. అయితే వాటిలో కేవలం 17 ఫోన్లే తమకు దొరికాయని ఈడీ తెలిపింది. అమిత్? అరోరా వాడిన 11 ఫోన్లను, ఎమ్మెల్సీ కవిత వాడిన 10 ఫోన్లను ఆధారాలు దొరకకుండా ధ్వంసం చేశారని పేర్కొంది. 2021 డిసెంబర్ నుంచి ఈ ఏడాది ఆగస్టు వరకు (9 నెలల్లో ) కవిత 10 ఫోన్లు మార్చారని ఈడీ తెలిపింది. ఆ 10 ఫోన్ల IMEI నెంబర్లను అమిత్ అరోరా రిమాండ్ రిపోర్టులో పొందుపరిచింది.

**అమిత్ అరోరా ఫోన్ కాల్ డేటాలో కవిత నెంబర్**

అమిత్ అరోరా ఫోన్ కాల్ డేటాలో కవిత ఫోన్ నెంబర్ ఉందని.. ఆయనతో ఎమ్మెల్సీ కవిత పలు సార్లు మాట్లాడారని రిమాండ్? రిపోర్టులో పొందుపరిచారు. అమిత్ అరోరా తన ఫోన్ నుంచి కవితకు 10 సార్లు కాల్ చేసినట్లు ఈడీ పేర్కొంది. లిక్కర్ స్కాం బయటికి వచ్చినప్పటి నుంచి ఆధారాలు లేకుండా చేసే ప్రయత్నం చేశారని..అందులో భాగం గానే ఫోన్లు మార్చారని ఈడీ అధికారులు చెప్పారు. ఈ కేసులో ధ్వంసమైన 153 ఫోన్ల విలువ దాదాపు రూ.1.38 కోట్లు ఉంటుందని ఈడీ అంచనా వేసింది.

**విజయ్ నాయర్ కు సౌత్ గ్రూప్ నుంచి రూ.100 కోట్లు**

(బుధవారం) అమిత్ అరోరాను అధికారులు కోర్టులో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగానే రిపోర్టు దాఖలు చేయగా.. అందులో టీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత, వైసీపీ ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి పేర్లు ఉన్నట్లు తెలిసింది. ఢిల్లీలో అధికారంలో ఉన్న ఆప్ పార్టీకి కమీషన్ల కోసమే ఢిల్లీ లిక్కర్ పాలసీలో హెూల్? సేల్? మద్యం వ్యాపారులకు అత్యధికంగా మార్జిన్ పెట్టారని ఈడీ ఆరోపించింది. 5శాతం ఉన్న మార్జిన్ ను ఏకంగా 12శాతానికి పెంచి, అందులో 6 శాతం మార్జిన్ ను కమీషన్ల రూపంలో ఆప్ పార్టీకి ముడుపులు అందేలా లిక్కర్ స్కాం తయారు చేశారని రిమాండ్? రిపోర్టులో పేర్కొన్నారు. ఆప్ ముఖ్య నాయకుల తరఫున విజయ్ నాయర్ కు సౌత్ గ్రూప్ నుంచి రూ.100 కోట్లు అందాయని, సౌత్ గ్రూప్ లో ఎమ్మెల్సీ కవిత, ఏపీ ఎంపీ మాగుంట శ్రీనివాసులు, శరత్ రెడ్డి ఉన్నారని ఈడీ ఇవాళ విడుదల చేసిన అమిత్ అరోరా రిమాండ్? రిపోర్టులో వెల్లడించింది.

**ఆధారాలు దొరకకుండా 153 ఫోన్లు ధ్వంసం**

ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో దాదాపు 36 మంది నిందితులు/అనుమానితులు ఉన్నారని అమిత్? అరోరా రిమాండ్? రిపోర్టులో ఈడీ పేర్కొంది. వారందరూ దాదాపు 170 ఫోన్లను వినియోగించారని.. అయితే వాటిలో కేవలం 17 ఫోన్లే తమకు దొరికాయని ఈడీ తెలిపింది. అమిత్? అరోరా వాడిన 11 ఫోన్లను, ఎమ్మెల్సీ కవిత వాడిన 10 ఫోన్లను ఆధారాలు దొరకకుండా ధ్వంసం చేశారని పేర్కొంది. ఈ కేసులో ధ్వంసమైన 153 ఫోన్ల విలువ దాదాపు రూ.1.38 కోట్లు ఉంటుందని ఈడీ అంచనా వేసింది.

**ఎవరీ అమిత్? అరోరా ?**

గురుగ్రామ్ కు చెందిన అమిత్ అరోరా బడ్డీ రిటైల్ కంపెనీ డైరెక్టర్?గా ఉన్నారు. ఢిల్లీ మద్యం పాలసీ రూపకల్పనలో ఆయన కీలకంగా వ్యవహరించినట్లు తెలుస్తోంది. ఢిల్లీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియా సన్నిహితుల్లో అమిత్ ఒకరు.ఇవాళ ఉదయం ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఈడీ మద్యం వ్యాపారి అమిత్ అరోరాను అరెస్ట్ చేసింది. సిసోడియాకు అర్జున్ పాండే, దినేశ్ అరోరా, అమిత్ అరోరా అత్యంత సన్నిహితులు కాగా.. వీరిలో దినేశ్ అరోరా సీబీఐ కేసులో అప్రూవర్?గా మారాడు. అధికారులు అతడి స్టేట్?మెంట్ కూడా రికార్డు చేశారు.

**సీబీఐ ఛార్జ్?షీట్ లో ఏముంది ?**

మరోవైపు ఈ కేసులో సీబీఐ తొలి ఛార్జ్?షీట్ ఫైల్ చేసింది. సుమారు 10 వేల పేజీల ఛార్జ్?షీట్ ను రౌస్ అవెన్యూ కోర్టులో అధికారులు దాఖలు చేశారు. ఛార్జ్?షీట్ లో %ూ%1 గా కుల్దీప్ సింగ్, %ూ%2 గా నరేంద్ర సింగ్, %ూ%3గా విజయ్ నాయర్, %ూ%4 గా అభిషేక్ బోయిన పల్లి ఉన్నారు. ఈ కేసులో మొదట సీబీఐ విచారణ జరపగా.. తర్వాత ఈడీ రంగంలోకి దిగింది. విజయ్ నాయర్, అభిషేక్ రావుకు ఇప్పటికే సీబీఐ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. దానిపై స్టే ఇచ్చేందుకు ఢిల్లీ హైకోర్టు నిరాకరించింది.

# బాసర ట్రిపుల్ ఐటీలో 80మంది విద్యార్థులకు ఫుడ్ పాయిజన్

-మొదటి పేజి తరువాయి

క్యాంపస్ లోని శక్తి క్యాంటిన్ లో తిన్న విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయినట్లు చెబుతున్నారు. గతంలోనే శక్తి కిచెన్ భోజనంలో కప్ప వచ్చిందని విద్యార్థులు చెబుతున్నారు. క్యాంపస్ లోని విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ జరగడంతో వాంతులు, విరేచనాలతో విద్యార్థులు ఇబ్బంది పడ్డారు. అయితే అస్వస్థతకు గురైన వారిలో ఐదుగురికి మాత్రం ట్రిపుల్ ఐటీ ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నట్టు సమాచారం. శక్తి క్యాంటీన్ తో పాటు %ూ% క్యాటరర్స్ ను కేంద్రీయ భండార్ ఆధ్వర్యంలోనే కొనసాగుతుండడం గమనార్హం.

# హైకోర్టులో 'సిట్' కౌంటర్

-మొదటి పేజి తరువాయి

లేదన్న సిట్ అధికారులు.. కౌంటర్ లో మాత్రం ఆయన పేరును చేర్చడం గమనార్హం. సాక్షుల వాంగ్మూలాలను రికార్డు చేయాల్సిన అవసరం ఉందని సిట్ పేర్కొంది.అనుమానితులకు 41 a crpc కింద నోటీసులు జారీ చేసి విచారణ చేస్తున్నామని స్పష్టం చేసింది. ఆడియో టేప్ వ్యవహారంలో వెలుగులోకి వచ్చిన వ్యక్తులపై దర్యాప్తు చేయాల్సి ఉందని తెలిపింది. 41 %ఖ ఎతీజూఎ% నోటీసులు అందుకున్న వారి జాబితాను కౌంటర్ లో సిట్? అధికారులు ప్రస్తావించారు . నిందితులు నంద కుమార్, రామచంద్ర భారతి, సింహయాజిల మధ్య జరిగిన సంభాషణ ఆధారాలను కౌంటర్ లో పేర్కొన్నారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్ వాట్సాప్ చాటింగ్ వివరాలను కూడా సమర్పించారు. ముగ్గురి కాల్ డేటా వివరాలను సైతం కౌంటర్ లో పొందుపరిచారు.

# జోరుగా..హుషారుగా..ఫ్రెషర్స్ డే పార్టీ

## ఆటపాటలతో హోరెత్తిన కూకట్ పల్లి సిద్ధార్థ కళాశాలలు












సిద్ధార్థ డిగ్రీ & పీజీ కళాశాలల ఫ్రెషర్స్ డే వేడుకలు కూకట్ పల్లి నైనా గార్డెన్ లో ఘనంగా జరిగాయి. విద్యార్థుల ఆట పాటలతో హోరెత్తిస్తూ ఘనంగా ఫ్రెషర్స్ ను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉల్లాసంగా గడిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీఎస్ఎండీసీ వైస్ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ డా.జి మల్సూర్,
జీహెచ్ఎంసీ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ ఎం.రంగారావు, సిద్ధార్ధ కళాశాల ఛైర్మన్ జి.నాగయ్య, కళాశాల ప్రెసిడెంట్ జి. భాస్కరరావు, కళాశాల డైరెక్టర్ ఈ. మధుసూదన్ రావు, ఎస్ అరవింద్ రావు, కళాశాల ప్రిన్సిపాల్స్ ఏ.పద్మప్రియ, ఎన్.చంద్రశేఖర్ నాథ్, లెక్చరర్లు, పాల్గొన్నారు. విద్యార్థులను భవిష్యత్ గురించి మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కళాశాల యొక్క గొప్పతనం,విశిష్టత, ప్రాముఖ్యత గురించి కాలేజీ ప్రెసిడెంట్ భాస్కర్ రావు ఈ సందర్భంగా విద్యార్థులకు వివరించారు.









# ఏకశిల పార్క్ నుండి అమరవీరుల స్తూపం వరకు కొవ్వొత్తుల ర్యాలీ






ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ ఆదేశాల మేరకు దీక్ష దివాస్ లో భాగంగా ఏకశిల పార్కు నుండి అమర వీరుల స్తూపం వరకు కొవ్వొత్తుల ర్యాలీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవ్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధనలో యువకుల పాత్ర ఎంతో ప్రాధాన్యమైనది తెలంగాణ కోసం ఎందరో యువకులు తమ ప్రాణాలను కూడా లెక్కచేయకుండా అమరులైనారు వారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ నివాళులర్పించాలన్నాన్నారు. తెలంగాణ కెసిఆర్ ప్రభుత్వం అమరులైన కుటుంబాలను ఆర్థికంగా ఆదుకున్నది అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ డివిజన్లకు చెందిన కార్పొరేటర్లు మరియు డివిజన్ల ప్రెసిడెంట్లు, టిఆర్ఎస్వి నాయకులు మరియు మహిళలు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# మద్యం అధిక ధరలు భరించలేక గుడుంబాకు అలవాటు పడుతున్న యువత

- గుడుంబా తాగి ప్రాణాలు కోల్పోతున్నారు
- మండలంలో ఇంత జరుగుతున్న చోద్యం చూస్తున్న అధికారులు
- పరిస్థితి ఇలాగే ఉంటే 29 గ్రామపంచాయతీలు కలిసి రోడ్డెక్కి ఉద్యమం చేస్తాం
- బయ్యారం మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు పోలబోయిన వెంకటేశ్వర్లు

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం లోని మద్యం ఎమ్మార్పీ రేటు కంటే కోటర్ కి 50 రూపాయలు అదనంగా ఉండటం వలన సామాన్యులు మద్యం కొనలేక యువత గుడుంబాకు అలవాటు పడి అతి చిన్న వయసులోనే, ప్రాణాలు పోగొట్టుకొంటున్నరు.ఖ్వాటర్లరేటు పెరగడంతో, తక్కువ ధరకు గుడుంబా దొరుకుతుంది అని, 20 నుండి 35 సంవత్సరాల లోపు యువత,తమ బంగారు భవిష్యత్తును పోగొట్టుకునేదే కాకుండా,తమ ప్రాణాలు పోగొట్టుకొంటుంటే మా ప్రాణం తరుక్కుపోతుంది.సారాకు అలవాటుపడిన పిల్లలు చదువులు మానేసి, తల్లిదండ్రుల మాట వినడంలేదు.పెళ్ళైనవారు భార్యపిల్లలను పోషించలేక నిత్యం ఆ కుటుంభం గోడవలతో సతమతం అవుతుంది.ఈలాంటి సమస్యలు, ఒక ప్రజా ప్రతినిధులుగా చూడలేక, అధికారులతో ఎన్నో సార్లు మొరపెట్టుకోగా, అసలు మా ప్రజాప్రతినిధుల మాట లెక్కేచేయటం లేదు. అరికట్టాల్సిన అధికారుల కనుసైగల్లో దందా అరికట్టవలసిన అధికారుల కనుసైలలో ఈ దందా నడుస్తుంనది,ఈమాటంటే వారికి కోపం, కానీ వారికి ఎంత దందా చేస్తే అంత కాసులవర్షం,వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిన బయ్యారంలో ఇంత జరుగుతున్న చోద్యం చూస్తున్న అధికారులు, అందరూ కాసులకెళ్లే చూస్తే ప్రజల ప్రాణాలు కాపడేవారే, లేరా అని ప్రశ్నించారు.పరిస్థితి ఇలాగే కొనసాగితే,బయ్యారం మండల 29 గ్రామ పంచాయితీ ప్రజాప్రతినిధులతో బహిరంగంగా రోడ్డుకి ఎక్కి ఉద్యమిస్తామని బయ్యారం మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు పోలబోయిన వెంకటేశ్వర్లు అన్నారు....

# టిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు



**సూర్యాపేట జిల్లా** :హైదరాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే గారి నివాసంలో తిరుమలగిరి మండలం వెలిశాల గ్రామ కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యులు ఎల్లంలా అశోక్, నాయకులు కడారి మల్లేష్,చంద్రయ్య,చీకటి వెంకన్న, మూల వీరారెడ్డి, ముత్తయ్య, లింగయ్య వారితో పాటు పలువరు నాయకులు టిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై నేడు తుంగతుర్తి శాసనసభ్యులు డా.గాదరి కిశోర్ కుమార్ గారి సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలోకి చేరడం జరిగింది.
నూతనంగా %బ=ా% పార్టీలోకి చేరిన వారిని గులాబీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

# సైబర్ క్రైమ్ పై అవగాహన సదస్సు

- నేషనల్ కంప్యూటర్ సెక్యూరిటీ డే సందర్భంగా విద్యార్థులకు సైబర్ క్రైమ్ పై అవగాహన కల్పన.




**ఇల్లందు:** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో నేషనల్ కంప్యూటర్ సెక్యూరిటీ డే సందర్భంగా కళాశాల కంప్యూటర్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు నేటి సమాజంలో జరుగుతున్న సైబర్ క్రైమ్ నేరాలు, ఘోరాలు,సెక్యూరిటీపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధాన అధ్యపకురాలు డాక్టర్ పి. పద్మ మాట్లాడుతూ నేటి సమాజంలో జరుగుతున్న సైబర్ దాడుల నుంచి ప్రతి ఒక్కరు రక్షించుకోవడానికి సూచనలు తెలుపుతూ, సైబర్ భద్రత మీద ప్రతి ఒక్కరకి అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. అలాగే ప్రతి విద్యార్థిని విద్యార్థులు తమ తల్లిదండ్రులకు కూడా సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకురాలు శ్రీ రామోజీ ఈశ్వర్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ బిందు శ్రీ మరియు ఇతర అధ్యాపక బృందం పాల్గొనడం జరిగింది.

# తెరాస పార్టీలోకి భారీగా చేరికలు



హైదరాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే గారి నివాసంలో అడ్డగూడూరు మండల కేంద్రానికి చెందిన మాజీ మహిళా మండలి అధ్యక్షురాలు దాసరి వీరలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకురాలు, మాజీ సర్పంచ్ గుత్తా వినోద, పసునూరి లక్ష్మి, కాంగ్రెస్ జిల్లా నాయకులు బాలెంల సురేష్, కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పోలెపాక అబ్బులు, బీఎస్పీ పట్టణ అధ్యక్షుడు బోడ పాండు, వార్డు మెంబర్ బాలెంల దేవయ్య గారు వారితో మహిళలు 100 మంది నాయకులు తెరాస పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై నేడు తుంగతుర్తి శాసన సభ్యులు డా.గాదరి కిశోర్ కుమార్ గారి సమక్షంలో తెరాస పార్టీలోకి చేరడం జరిగింది.
నూతనంగా తెరాస పార్టీలోకి చేరిన వారిని గులాబీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో అడ్డగూడూర్ మండల పార్టీ అధ్యక్షుడు
కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు,
జడ్పిటిసి శ్రీరాముల జ్యోతి అయోధ్య, చిప్పలపల్లి మహేంద్ర నాథ్ మాజీ చైర్మన్ మోత్కూర్, తెరాస పార్టీ మండల ప్రధానకార్యదర్శి చేగోని సత్యం గౌడ్, అడ్డగూడూర్ గ్రామ సర్పంచ్ బాలెంల త్రివేణి దుర్గయ్య, మండల యూత్ అధ్యక్షుడు లింగాల అశోక్ గౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు దేవగిరి, కుకునూరు వెంకటరెడ్డి, బాలెంల విద్య సాగర్, అరవింద్, రమేష్, బాబు మహాజన్, కిరణ్, నరేష్, సింహాద్రి, ఆనంద్, మధు, జనార్దన్, రవి,కృష్ణ,నరేందర్, మహేందర్, దిలీప్ తెరాస పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గొర్రెల మేకల పెంపకం దారుల మండల అధ్యక్షునిగా గుండాల లింగయ్య యాదవ్




యాదవులంతా ఐక్యంగా ఉండాలని గొర్రెల మేకల పెంపకం దారుల సంగం (%+వీూా%) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడత రవీందర్ యాదవ్ అన్నారు. గొల్ల కుర్మలకు గొర్రెల బదులు నగదు బదిలీ చేయాలని,ఆరు లక్షల రూపాయల ప్రమాద బీమాను కల్పించాలని, బుధవారం మండల కేంద్రంలో గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం మండల ప్రథమ మహాసభలో పాల్గొని మాట్లాడుతూ 50 సంవత్సరాలు నిండిన గొర్రెల కాపరులకు 5000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలని డీడీలు లేకుండా 18 సంవత్సరాల నుండి ప్రతి ఒక్క గొల్ల కులస్తులకు ఐదు లక్షల రూపాయల వరకు నగదు బదిలీ చేయాలని అన్నారు. అనంతరం తెలంగాణ గొర్రెల మేకల పెంపకం దారుల మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షునిగా గుండాల లింగయ్య యాదవ్ ఉపాధ్యక్షులు గా భూతం వీరయ్య యాదవ్ పచ్చిపాల దేవ లింగం ప్రధాన కార్యదర్శి కాడబోయిన మల్లయ్య యాదవ్ సహాయ కార్యదర్శిగా కొమ్ము అశోక్ వల్లపుప్పలయ్య గౌరవ అధ్యక్షులు చెవిటి కొమరయ్య బోర సోమయ్య సలహాదారులు వల్ల పు ఉప్పలయ్య వీరబోయిన రాములు గాడ్డుల వెంకన్న దగ్గుల లింగయ్య మట్టపల్లి కరుణాకర్ మల్లయ్య తోట శ్రీనివాస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకొని నియామక పత్రాలను అందజేశారు ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య వీరబోయిన రవి వజ్జ వినయ్ కొంపెల్లి కసనబోయిన లింగయ్య కొమ్ము అశోక్, దగ్గుల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

శుభ తెలంగాణ
RNI-TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్టుగా రాసే తెలుగు దినపత్రిక
గురువారం | మేడ్చల్
1 డిసెంబర్ 2022
www.subhatelangana.in


## జిల్లా సైన్స్ ఫేయిర్ లో మొదటి ప్రైజ్.

కామరెడ్డి జిల్లా పిట్లం మండలంలోని రాంపూర్ గ్రామపంచాయతీ పరిధిలోగల జడ్.పి.హెచ్.ఎస్ రాంపూర్ కలర్ పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థి సాయి మోహన్ ఎన్నిక కావడం జరిగింది . ఈ ప్రాజెక్టు రాష్ట్ర స్థాయికి ఎన్నిక కావడం జరిగింది. ఈ ప్రాజెక్టుకు గైడ్ టీచరుగా కిష్టయ్య , స్వరూప పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, జిల్లా సైన్స్ విద్యాధికారి సిద్ధిరాం రెడ్డి , జాతీయ స్థాయి శాస్త్రవేత్త పైడి ఎల్లారెడ్డి పాల్గొన్నారు.: విద్యార్థి స్థానికంగా గ్రామంలో ఉన్న కోతుల సమస్యను మరియు వర్షాకాలంలో ఇల్లు కురవకుండా సులభంగా ఇంటి పైకప్పుపై పాలిథ్దీన్ కవర్ను కప్పడము మరియు తీయడం అనే అంశమును ప్రధానంగా చేసుకొని ఎక్కువ మనుషులు ఎక్కువమంది లేకుండా ఒకరు మాత్రమే ఇంటి పైకప్పు పై పాలిథ్దీన్ కవర్ను కప్పే యంత్రాన్ని తయారుచేసి కలెక్టర్ గారిచే ప్రశంసలు అందుకున్నారు.

## పాఠశాలలో సైన్స్ ఫేయిర్ లో జిల్లాస్థాయి ప్రధమ బహుమతి



పాఠశాలలో సైన్స్ ఫెయిర్ లో జిల్లాస్థాయి ప్రథమ బహుమతి పొందినందుకు గాను విద్యార్థులను ఉపాధ్యాయులను రాంపూర్ గ్రామపంచాయతీ తరపున సన్మానం చేయడం జరిగింది చేయడం జరిగింది ఈ కార్యక్రమంలోపిట్లం మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు రాంపూర్ గ్రామ సర్పంచ్ నారాయణరెడ్డి , ఎస్ఎంసి చైర్మన్ రమేష్ , మాజీ చైర్మన్ మాడ రాములు, కాశి రెడ్డి, బాలయ్య ,సాయ గౌడ్ మాజీ సర్పంచ్ , లక్ష్మా గౌడ్ ,శ్రీనివాస్ రెడ్డి, కృష్ణ కారోబార్, మరియు ప్రధానోపాధ్యాయుడు ఆనంద్ , ఉపాధ్యాయ బృందం విట్టల్, సదానంద్ సాయిబాబా, వేద ప్రకాష్ , కృష్ణ గౌడ్ ,రాజు , ప్రసన్న ,సాయిలు , పాల్గొన్నారు.

## కిషోర్ అన్నకి హ్యాట్రిక్ విజయం పక్కా మూడోసారి కూడా తగ్గేదేలే : ప్రవీణ్ కందుకూరి ( PK)



**సూర్యాపేట జిల్లా,** తుంగతుర్తి నియోజకవర్గంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా గాదరి కిషోర్ అన్న గారిదే హ్యాట్రిక్ విజయమని... మూడోసారి కూడా తగ్గేదేలే అన్నట్టుగా తుంగతుర్తి శాసనసభ్యులు, పొలిటికల్ యూత్ ఐకాన్, గౌరవ శ్రీ టైగర్ డాక్టర్ గాదరి కిషోర్ గారు దూసుకుపోతున్నారని టిఆర్ఎస్ పార్టీ సూర్యాపేట జిల్లా యూత్ నాయకులు ప్రవీణ్ కందుకూరి అన్నారు. ప్రజల కష్టాలు తీర్చడంలో 24 గంటలు శ్రమించి వారానికి నాలుగు ఐదు రోజులు నియోజకవర్గంలోనే గడుపుతున్నటువంటి కిషోర్ అన్నకు నియోజకవర్గంలో ప్రతిపక్ష పాత్ర పోషించే నాయకుడే లేదని ప్రతిపక్ష పార్టీ అవసరం లేదని అన్ని పార్టీల నుండి ప్రజలు స్వచ్ఛందంగా కిషోర్ అన్న గారి నాయకత్వంలో తుంగతుర్తి నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీలో చేరడం ద్వారా ప్రజా నాయకుడిగా, ప్రజల మనసు గెలుచుకున్న నిజమైన యువ నాయకుడిగా కిషోర్ అన్న గారి స్థాయి ఏంటో తెలియజేస్తుందని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ శ్రీ కేసీఆర్ గారి తో ఉన్నచనుతో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రివర్యులు ఉమ్మడి నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు గుంటకల్ జగదీశ్ రెడ్డి గారి సహకారంతో నియోజకవర్గానికి సుమారు మూడు వేల కోట్లు తీసుకొచ్చి అనేక రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేయడంతో పాటు మరీ ముఖ్యంగా అట్టడుగున ఉన్న దళితుల జీవితాలు సమూలంగా మారాలని ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన దళిత బంధు పథకం పైలెట్ ప్రాజెక్టుగా 2500 కుటుంబాలు కలిగిన తిరుమలగిరి మండలాన్ని ఎంపిక చేయడం ప్రతి కుటుంబానికి 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయం చేకూరేలా సుమారు 250 కోట్లు విడుదల చేపించి ప్రతి కుటుంబానికి లబ్ధి చేయడం, అదేవిధంగా నియోజకవర్గానికి మొదటి విడతగా 100, ఇప్పుడు 500 యూనిట్లు కల్పించడం ద్వారా నియోజకవర్గంలో దళిత కుటుంబాలు ఆర్థిక పరిపుష్టి పొందేలా కృషి చేయడంతో ఆయన బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోరుకోవడం లో ముందు ఉంటారని తెలియజేస్తుందని అన్నారు.

## ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన ఆర్యవైశ్య సంఘం సభ్యులు.



కామారెడ్డి జిల్లాపిట్లం మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రి నిర్మాణానికి అహర్నిశలు కృషిచేసిన జుక్కల్ ఎమ్మెల్యే ప్యానల్ స్పీకర్ హన్మంతు షిండే కు పిట్లం ఆర్యవైశ్య సంఘం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు పట్టణ అధ్యక్షుడు గంగ ప్రవీణ్ తెలిపారు . ఈ సందర్భంగా బుధవారం నాడు మండల కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పిట్లం మరియు చుట్టుపక్కల ప్రాంత ప్రజల చిరకాల వాంఛ అయిన 30 పడకల ఆసుపత్రి కోసం నిధులు మంజూరు చేయడం వల్ల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు . 30 పడకల ఆసుపత్రి నిర్మించడం వల్ల ప్రజలకు అన్ని రకాల వైద్య సదుపాయాలు అందుతాయని వైద్యం కోసం దూరప్రాంతాలకు వెళ్ళవలసిన అవసరం ఉండదని అన్నారు . వచ్చే నెల మూడో తేదీన వైద్య శాఖ మంత్రి హరీష్ రావు చేతుల మీదుగా ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేయటం హర్షనీయమని అన్నారు . 30 పడకల ఆసుపత్రి నిర్మాణానికి కృషిచేసిన ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు ఉడుగుల శ్రీకాంత్ , పట్టణ ఉపాధ్యక్షుడు ప్రసాద్ , కోశాధికారి ఉప్పు విట్టల్ , మండల కార్యదర్శి ప్రసాద్ , వైశ్య సంఘం సలహాదారులు పద్మ రవి , గంగ అశోక్ , గంగ విశ్వనాథ్ , బెజుగం రవి , వైశ్య యూత్ ఉపాధ్యక్షుడు కపిల్ పాల్గొన్నారు .

# సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన... మోసపూరిత మెసెజ్‌లకు స్పందించొద్దు...






**బచ్చన్నపేట మండల :** సైబర్ నేరాలను అరికట్టేందుకు ప్రతీ ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని బచ్చన్నపేట ఎస్సై నవీన్ కుమార్,సృజన్ కుమార్ అన్నారు.బుధవారం బచ్చన్నపేట మండలంలోని ఆలీంపూర్ గ్రామంలోనీ ప్రభుత్వ పాఠశాలలో డిసిపి సీతారాం, ఎసిపి దేవేందర్ రెడ్డి, సిఐ నాగబాబు ఆదేశాల మేరకు సైబర్ నేరాల బారిన పడకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....విద్యార్థి దశ నుండే ప్రతీ ఒక్కరు విద్యాభ్యాసంలో కొత్తవిషయలను నేర్చుకుంటూ సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు.నేటి సమాజంలో ఆన్లైన్ మోసాలు విపరీతంగా కొనసాగు తున్న తరుణంలో ప్రతి ఒక్కరు ఈ ఆన్లైన్ మోసాల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు.బ్యాంక్ లావాదేవీలను ఆసరాగా చేసుకుని మాయమాటలు చెప్తూ, బహుమతులు వచ్చాయని, లాటరీ తగిలిందని, లోన్లు ఇస్తామని, ఇతరత్రా ఆశ చూపి ఆన్ లైన్ ద్వారా డబ్బులకు ఎర వేస్తున్నరని అటువంటి వ్యక్తులు పంపే మెసేజ్ లకు స్పందించరాదని తెలిపారు.సైబర్ నేరాలపై శిక్షణ పొందిన విద్యార్థులు ఎవరూ కూడా సైబర్ నేరాల బారినపడి మోసపోకుండా తమ సహచర విద్యార్థులకు, తమ కాలనీవాసులు, ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.విద్యార్థినులను వేధింపులకు గురి చేస్తే,మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన పోకిరిలను చట్ట ప్రకారం శిక్షించడం జరుగుతుందన్నారు. బాలికలు తమ రక్షణ కోసం ప్రభుత్వం అమలు చేసిన చట్టాల గూర్చి వివరించారు.లైసెన్సులు లేని వారికి, మైనర్లకు వాహనాలు ఇస్తే చర్యలు తల్లిదండ్రుల పై, వాహన యజమానుల పై కేసులు నమోదు చేసి వాహనాలు సీజ్ చేస్తామని తెలిపారు.ఎవరైనా చట్ట వ్యతిరేక పనులకు పాల్పడితే డయల్ 100 గాని, స్థానిక పోలీసులకు సమాచారం అందించాలన్నారు.ఎవరనైనా సైబర్ నేరాల బారిన పడుతే 1930 హెల్ప్ లైన్కు ఫిర్యాదు చేయాలని సూచించారు...

# ఇబ్రహీంపట్నం లో బీజేపీ జిల్లా కార్యవర్గ సమావేశం

**ముఖ్య అతిధిగా మధ్యప్రదేశ్ బిజెపి పార్టీ ఇన్చార్జి మురళీధరరావు హాజరు**



**ఇబ్రహీంపట్నం :** ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలోని బాలాజీ గార్డెన్ లో భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సమావేశం బుధవారం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం కు ముఖ్య అతిధిగా మధ్యప్రదేశ్ బిజెపి పార్టీ ఇన్చార్జి మురళీధరరావు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎనిమిదిన్నర సంవత్సరాల తెరాస పాలనలో పూర్వ రంగారెడ్డి జిల్లాను పరిపాలన సౌలభ్యం కోసమని మూడు జిల్లాలుగా చేసిన సమస్యలు పరిష్కారం కాకపోగా రెట్టింపు అయ్యాయని,ఎట్టకేలకు జిల్లా పరిధిలో కలెక్టరేట్ ఏర్పాటు చేసినప్పటికీ ఇంకా కొన్ని డిపార్ట్మెంట్లు కార్యాలయాలు హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్నాయన్నారు.రాష్ట్రం ఏర్పడిన తర్వాత నీళ్లు,నిధులు, నియామకాలు సవ్యంగా జరుగక పోవడంతో ప్రజలు నానాఇబ్బందులు పడుతున్నారని,రాష్ట్రంలో కల్వకుంట్ల కుటుంబం,జిల్లాలో పట్లోళ్ల కుటుంబం ఆడిందే ఆటగా,పాడిందే పాటగా కొనసాగుతుంటే మరొకవైపు అధికార పార్టీ ఎమ్మెల్యేలు ఎంపీలు ఎమ్మెల్సీలు ఆస్తులు పెంచుకోవడంలో ఉన్న ఆసక్తి ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చకపోవడం దారుణమని, తెరాస అవినీతి పాలనకు బిజెపి తొందరలోనే చరమగీతం పాడుతుందన్నారు. జిల్లాలోని కడ్తాల్, కందుకూర్, యాచారం మండలాలలో సుమారు 19 వేల ఎకరాలలో ఫార్మాసిటీ ఏర్పాటు చేయడాన్ని,యాచారం మండలంలో మైనింగ్ జోన్లు రద్దుచేసి ఈ ప్రాంతాల రైతులకు న్యాయం చేయాలని జిల్లా బిజెపి డిమాండ్ చేస్తుంది.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర దళిత మోర్చా అధ్యక్షులు కొప్పు బాషా జాతీయ బీసీ సభ్యులు ఆచారి, జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు బూర నర్సయ్య గౌడ్,వీరేందర్ గౌడ్, పోరెడ్డి నరసింహారెడ్డి, ముత్యాల భాస్కర్ , నాయిని సత్యనారాయణ,జక్కా రవీందర్ రెడ్డి, పోరెడ్డి అర్జున్ రెడ్డి ఎంపీపీ కొప్పు సుకన్య , మండలాల అధ్యక్షులు దండే శ్రీశైలం, తాంద్ర రవీందర్, నాయకులు ముత్యాల మహేందర్ బూర దిలీప్ గౌడ్,పగడాల శ్రీశైలం, బిజెపి శ్రేణులు పాల్గొన్నారు.

## ఇసోజిపేట్ పెద్ద చెరువు కట్ట చీల్చి అక్రమ బాట వేసుకున్న భూ బకాసురుడు



మండల పరిధిలోని ఇసోజిపేట లో భూ బకాసురులు పెద్ద చెరువు కట్టను చీలుస్తూ తమకు నచ్చిన పంట పొలాల్లోకి బాట వేసుకుంటున్న వైనం పట్టించుకోని అధికారులు ఇదే అదునుగా చూసి పలువురు కట్టను చీలుస్తూ కట్ట యొక్క పటిష్టత తగ్గి నాణ్యతలోపించి కట్ట కింది భాగంలో నీళ్ళు జల్లించి కట్టపలిగే అవకాశం ఉందని పలువురు రైతులు వాపోతున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇలా జరగకుండా చూడాలని పలువురు రైతులు అభ్యర్థిస్తునారు.

## పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ పునర్నిర్మాణ పూజ కార్యక్రమం



**ఇబ్రహీంపట్నం :** యాచారం మండల పరిధిలోని నందివనపర్తి పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ పునర్నిర్మాణ పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పూజా కార్యక్రమం అనంతరం మాజీ సర్పంచ్ రాజునాయక్ గుడి పునర్నిర్మాణానికి అయ్యే ఖర్చు మొత్తం తానే బరిస్తానని తెలిపారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మరియు విశ్వ బ్రాహ్మణ కుల పెద్దలు రాజునాయక్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉదయశ్రీ రవీందర్ రెడ్డి, బి.ఎన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి, కారోబార్ మహేందర్,తెలగమల్ల రవి,నాగరాజు,సతీష్,కులపెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తోటి వీఆర్ఏకు ఆర్థిక సహాయం అందజేత



వరంగల్ జిల్లా నెక్కొండ మండల నాగారం గ్రామ వీఆర్ఏ తెప్ప బాబు వయస్సు (29), ఆర్థిక పరిస్థితి బాగాలేక ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందారు. ఇతనికి భార్య తెప్ప నవీన వయస్సు 22, ఇద్దరు ఆడపిల్లలు, ఇందు(7), సహస్య శ్రీ(4), 9 నెలల కుమారున్ని చూసి ఆవేదనకు గురైన తోటి వీఆర్ఏలు మేము సైతం మీ కుటుంబానికి అండగా ఉంటామని మానవతా దృక్పథంతో రాష్ట్ర వీఆర్ఏల అందరి సహకారంతో 1,00,000/- ఒక లక్ష రూపాయలు చిన్న పాప సహస్యశ్రీ(4) పేరు మీద ఫిక్స్ డిపాజిట్ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు.ఇట్టి కార్యక్రమానికి సహాయం చేసిన అందరి సమక్షంలో దశ దిన కర్మ రోజు ఇట్టి డిపాజిట్ పత్రాలు వారి కుటుంబానికి అందజేశారు . ఇట్టి కార్యక్రమంలో వరంగల్ జిల్లా జేఏసీ చైర్మెన్లు రాపోలు నర్సయ్య, మహబూబాబాద్ జిల్లా చైర్మన్ బెజ్జం భరత్, వరంగల్ జిల్లా కో కన్వీనర్ కర్ణకంటి రాజేష్, మండల అధ్యక్షులు సింగారపు రమేష్, కో చైర్మెన్ ఇల్లుటూరి రవికుమార్, సహారా, అశోక్, మధు, రాజు, రాంచంద్రు, సారంగపని, కుమార్, వివేక్, ప్రభాకర్, మంగీలాల్, ఎర్రయ్య తదితర వీఆర్ఏలు పాల్గొన్నారు.

# "షి"టీం ఆధ్వర్యంలో వేదింపుల పై అవగాహన కార్యక్రమము.

**మహబూబాబాద్ :** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలోని "షి"టీం ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు గూడూరు నందు దాదాపు 300 మంది విద్యార్థిని, విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ర్యాగింగ్ భూతం, సైబర్ మోసాలు, బాలికల పై వేదింపులు అనే అంశాలపై అవగాహన కార్యక్రమము నిర్వహించారు.ఈ సందర్బంగా గూడూరు ఎస్ ఐ బి. సతీష్ . మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న వివిద నేరాలను వివరించి వాటి వల్ల కలిగే అనర్థాలను తెలియజేసారు. మంచి విద్యార్థులు అలాంటి వాటి జోలికి పోకుండా ఉండాలని సూచించారు. సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్నా సమస్యలు అమ్మాయిల అపహరణ, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ వాటిని ఎలా పరిష్కరించే మార్గాలను వివరించారు. ముఖ్యంగా బాలికల పై జరుగుతున్న లైంగిక వేధింపులు జరుగుతున్న విధానాలు వాటిని ఎలా అరికట్టాలో వివరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పొడెం.కాంతారావు, జి.మోహన్,సీ ఐ సీసీ ఎస్ మహబూబాబాద్, బి.సతీష్ ఎస్ ఐ గూడూరు, జడ్పీటీసీ సుచిత్ర .మరియు షి టీం ప్రతినిధులు, ఏ హెచ్ టీ ఎం భరోసా, నుండి .తాజుద్దీన్ యస్.ఐ. గాలిబ్,.అరుణ , ఊర్మిల ,జ్యోష్ణ ,మరియు స్థానిక బాలికల .బాలురు ,అరవింద పాఠశాలల ఉపాధ్యాయిని

ఉపాధ్యాయులు ,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com